క్లుప్తంగా

ఎలక్టోరల్ దరఖాస్తులపై సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్వో మల్లిబాబు

కాకినాడ రూరల్: భారత ఎన్నికల సంఘం ఆదేశం మేరకు నియోజకవర్గ పరిధిలోని సూపర్వైజర్లు, బీఎల్ఓలతో ఆర్డీఓ, ఎలక్ట్రోరల్ అధికారి మల్లిబాబు బుధవారం సర్పవరం జంక్షన్‌లోని మండల పరిషత్ కార్యాలయ వద్ద సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఫారం 6, 6ఎ, 7, 8 సవరణలకు సంబంధించి పెండింగ్‌లు, పోలింగ్ కేంద్రాల మార్పు, 1200 మంది ఓటర్ల కంటె ఎక్కువగా ఉన్న పోలింగ్ స్టేషన్ల గురించి ఓటర్ల సవరింపు తదితర అంశాలపై సూచనలు చేశారు. సమావేశంలో తహసీల్దార్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

నిస్సహాయులకు అండగా న్యాయస్థానాలు

కాకినాడ రూరల్: అన్యాయానికి గురైన నిస్సహాయులకు చేయూతనివ్వడానికి ప్రతి కోర్టులోను సేవాధికార సంస్థలు ఏర్పడ్డాయని న్యాయవాది రవిశంకర్ పట్నాయక్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. న్యాయం దృష్టిలో అందరూ సమానమేనని పేద, గొప్ప అనే తారతమ్యం లేదన్నారు. సమాజంలో అసమానతలు తొలగించడమే న్యాయవ్యవస్థ ప్రాథమిక లక్ష్యమన్నారు. ఇందుకు ఎస్సీ, ఎస్టీలు, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు ఇతరులు రూ.3 లక్షలు లోపు ఆదాయం ఉన్నవారికి ఉచిత న్యాయ సహాయం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, ఎస్. శ్రీ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా బీజేపీ అధ్యక్షుడు విశ్వేశ్వరరావు

బోట్‌క్లబ్: బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వర్రావు అన్నారు. స్థానిక గాంధీభవన్‌లో బుధవారం కాకినాడ సిటీ అసెంబ్లీ క్రియా శీల సభ్యులు సమావేశం నిర్వహించి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వై.మాలకొండయ్య, పైడా వెంకటనారాయణ, సాలగ్రామ లక్ష్మీప్రసన్న, ముత్తా నవీన్, మొసలగంటి సురేష్ పాల్గొన్నారు.

జాబ్‌మేళా వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

కాకినాడ సిటీ: జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరగబోవు జాబ్‌మేళా క్యాలండర్ వాల్‌పోస్టర్‌ను బుధవారం కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాకినాడ అధికారుల ఫోన్ నెంబర్లు

మున్సిపల్ అధికారులు	
కమిషనర్	9100945696
అదనపు కమిషనర్	9849907096
డిప్యూటీ కమిషనర్	9949921555
ఏసీపీ	9989743049
ఎంహెచ్‌వో	9949432320
ఎస్ఈ	9959988639
మేనేజర్	7093519888
టీపీఆర్వో	9701385284
అకౌంట్ ఆఫీసర్	9849907084
సిటీ మిషన్ మేనేజర్	7901610084
పంచాయతీ అధికారుల ఫోన్ నెంబర్లు	
డివిజనల్ పంచాయతీ అధికారి	9849903188
ఫుడ్ ఇన్‌స్పెక్టర్	9494297564
ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ	9100121109
జిల్లా వ్యవసాయశాఖాధికారి	8331056483
దేవదాయశాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్	9290145126
గృహ నిర్మాణశాఖ డీఈ	7093930577
పశుసంవర్ధకశాఖ జేడీ	9989932835
డీసీసీబీ జీయం	8341208227
జిల్లా సహకారశాఖ అధికారి	9100109168
జీజీహెచ్‌లో ముఖ్యమైన ఫోన్ నంబర్లు	
సూపరింటెండెంట్	98499 03870, 0884 2302001
సీఎస్ ఆర్ఎంవో	98499 03871
డీసీఎస్ ఆర్ఎంవో	98499 03871
ఆర్ఎంవో	0884 2302003
డిప్యూటీ కలెక్టర్, అడ్మినిస్ట్రేటర్	0884 2302002
అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)	98499 03873, 0884 2302004
పోలీస్ అవుట్‌పోస్ట్	83329 57924
అత్యవసర విభాగం	0884 2302021
బ్లడ్ బ్యాంక్	0884 2302009
మెడికల్ రికార్డ్స్ సెక్షన్ (ఎంఆర్‌డీ)	0884 2302018
ఆర్అండ్‌బి ఏఈఈ	9440818530
కరప పీహెచ్‌సీ డాక్టర్	8096940176
వేళంగి పీహెచ్‌సీ డాక్టర్	9962553545
పశుసంవర్ధకశాఖ ఏడీఏ	9490047668
నడకుదురు వెటర్నరీడాక్టర్	9652547579
వేళంగి వెటర్నరీ డాక్టర్	8332973558

చివరిలో సాగనీరూ..!

- అధికారులు, పాలకుల తీరుపై అన్నదాత వేదన
- నీటి తడిలేకుంటే పాలుపోసుకోని పరిస్థితి
- 25 రోజులైనా వంతు రాక అవస్థలు
- తప్ప, తాలు మిగులుతాయని రైతులు గగ్గోలు



వంతు రాక ఆరిపోయి, నెర్రెలు తీసిన పొలాన్ని చూపిస్తున్న రైతులు

కరప: రబీ చివరిలో సాగునీటి సమస్య వచ్చిపడింది. వరిచేలు ఈనిక, పాలు పోసుకునే దశలో ఉన్నాయని ఇప్పుడు నీరు కట్టకపోతే రబీచేలు ఎందుకూ పనికిరాకుండా పోతాయని అన్నదాతలు వాపోతున్నారు. ప్రతి ఎకరాకు సాగునీరందిస్తామన్న నాయకుల ప్రకటనలు ప్రచారానికే పరిమితమయ్యాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాత్రింబవళ్లు కాలువల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా చుక్క నీరు రావడం లేదని రైతులు గగ్గోలు పెడుతున్నారు. వాతావరణం అనుకూలంగా ఉండి దాళ్వా దిగుబడులు ఆశాజనకంగా ఉంటాయనుకుంటున్న ఈ తరుణంలో సాగునీటి సమస్య వచ్చిందని రైతులు వాపోతున్నారు. వంతుల వారీ విధానం అమలు చేస్తున్నా నీరందడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. 15 రోజులకు వంతు రావాల్సి ఉండగా 25 రోజులు పైబడినా వంతు రావడంలేదని ఇదెక్కడి విధానమని మండలం వలసపాకల, కొంగోడు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలో ఈ రబీ సీజన్‌లో 13 వేల ఎకరాలు వరిసాగు చేశారు. సంపర బోది నుంచి కొంగోడు చానల్ ద్వారా వలసపాకల, కొంగోడు గ్రామాల్లోని 500 ఎకరాలకు సాగునీరు సరఫరా చేస్తారు. కొంగోడు చానల్‌కు వంతు వచ్చి 25 రోజులైంది. అయినా వంతు ఇవ్వకుండా కూరాడ డ్యామ్‌కు ఎగువన ఉండే వేండ్ర, చింతపల్లి లాకుల వద్ద ఆపేసి రివాజుగా రావాల్సిన వంతు ఇవ్వకుండా పట్టుకుపోయారని రైతులు ఆరోపించారు. అయినా ఇరిగేషన్ అధికారులు పత్తాలేకుండా పోయారని, ఫోన్‌చేసి అడుగుతుంటే ఈ రోజు వస్తుంది, రేపు వస్తుందని చెపుతున్నారే తప్ప కాలువలోని నీరు రావడంలేదని రైతులు అంటున్నారు. ఫోన్లు చేస్తుంటే మంగళవారం సాయంత్రం ఇరిగేషన్ గుమాస్తా వచ్చి, పొలాలను చూశారు, రైతులు చుట్టుముట్టడంతో వెళ్లిపోయారు తప్ప కాలువలకు నీరు వదల లేదని రైతులు తెలిపారు. ఇప్పటికే ఎకరానికి రూ.30 వేల నుంచి రూ.35 వేలు పెట్టుబడులు పెట్టామని, ఇలాగైతే పెట్టుబడులు కూడా రాని పరిస్థితి ఏర్పడుతుంది. అధికారులు స్పందించి పూర్తి స్థాయిలో సాగునీరందించేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుకుంటున్నారు.



25 రోజులుగా వంతు రాక పంటపొలాలు ఆరిపోయాయని నిరసన తెలుపుతున్న రైతులు



వలసపాకలలో నీరు లేక ఆరిపోయిన వరిదుబ్బును చూపిస్తున్న రైతులు

వరి చేలు నెర్రెలు తీశాయి



ఆరు ఎకరాలు కౌలుకు సాగుచేస్తున్నాను. వరిచేలు ఈనిక, పాలుపోసుకునే దశలో ఉన్నాయి. ఇంతవరకు ఎకరానికి రూ.30 వేలు చొప్పున పెట్టుబడి పెట్టాను. ఇప్పుడు నీరు చాలా అవసరం. చేను తడపకపోతే గింజ గట్టి పడక పొల్లుకాయలుగా మారతాయి. చేను తడిపి 25 రోజులు పైబడినా వంతురాక చేలు ఆరిపోయి, నెర్రెలు తీశాయి. ఇలాగైతే పెట్టుబడులు కూడా వచ్చేలా లేదు. రబీలో నాలుగు రూపాయలు మిగులుతాయనుకుంటే, సాగునీటి ఎద్దడితో అప్పులు మిగిలేలా ఉన్నాయి.

వాసంశెట్టి ఆంజనేయులు, కౌలురైతు, వలసపాకల.

అధికారులు పట్టించుకోవడం లేదు



సొంతంగా 8 ఎకరాలు భూమి ఉంది. ఈ ఏడాది పంటలు బాగా పండుతాయనుకుంటున్నాం. రబీ సీజన్‌లో వంతుల వారీ విధానం అమలు చేస్తున్నారు. వంతులు ఎలా వస్తున్నదీ చూడాల్సి అధికారులు పట్టించుకోవడంలేదు. అందుకే సాగునీరందక ఇబ్బంది పడుతున్నాం. కూరాడ డ్యామ్ వద్ద వంతు అయిన తర్వాత కిందకు వదలాలి. అయితే ఎగువ ప్రాంతం వారు కిందకు రానీయకుండా పట్టుకుపోయినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొంగోడు చానల్‌కు వంతు ఇవ్వకపోతే ఈనిక దశలో ఉన్న చేలు పనిచేయకుండా పోతాయి.

వాసంశెట్టి రాముడు, రైతు, వలసపాకల.

కాలువలకు నీరు వస్తోంది



సంపర బోది పరిధిలోని కొంగోడు చానల్‌కు వంతురావడం ఆలస్యమైంది. కూరాడ డ్యామ్ వద్ద, కొంగోడు చానల్‌లో పెరిగిపోయిన చెత్తను తొలగించాం. కూరాడ డ్యామ్ వద్ద నీరువదిలాం. బుధ, గురువారాల్లో కొంగోడు చానల్ పరిధిలో ఆరిపోయిన పొలాలను తడిపేందుకు చర్యలు తీసుకున్నాం.

పుణ్యమంతుల సత్యనారాయణ (పీజీ), కరప డీసీ చైర్మన్

గర్భిణులు వైద్య సలహాలు పాటించాలి



కరప పీహెచ్‌సీలో గర్భిణులకు వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ ఏంజలిన్, డాక్టర్ శ్రావ్య

కరప: స్థానిక పీహెచ్‌సీలో సోమవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్‌లో భాగంగా గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. డాక్టర్ వి.ఏంజలిన్, గైనికాలజిస్ట్ (కాకినాడ) డాక్టర్ పెదిరెడ్డి శ్రావ్య వైద్య పరీక్షలు చేసి, గర్భిణిలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రతినెల గర్భిణిలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుంటూ, వైద్యుల సలహాలు పాటిస్తే సుఖప్రసవాలు జరుగుతాయన్నారు. మాతా, శిశు మరణాలు తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పీహెచ్‌సీ సిబ్బంది 43 మంది గర్భిణులకు రక్తపరీక్షలు, బీపీ, షుగరు టెస్ట్‌లు చేశారు. ఎంపీహెచ్ఎస్‌లు డీవీవీ సత్యనారాయణ, కె.రాజగోపాలరావు, సూర్యనారాయణ, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు వైద్య సేవలందించారు. వేళంగి పీహెచ్‌సీలో కూడా డాక్టర్ ఆర్.శ్రీనివాసనాయక్, డాక్టర్ ఎల్.సురేష్ సిబ్బందితో కల్సి గర్భిణులకు వైద్యపరీక్షలు చేశారు.

నేడు రౌండ్ టేబుల్ సమావేశం

కాకినాడ సిటీ: వక్ఫ్ చట్ట సవరణ–మైనారిటీలపై మరోదాడి అనే అంశంపై గురువారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్టు సీపీఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, జిల్లా కమిటీ సభ్యుడు దువ్వా శేషుబాబ్జీ బుధవారం తెలిపారు. స్థానిక సుందరయ్యభవన్‌లో సాయంత్రం ఐదు గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. వివిధ రాజకీయ పక్షాలు, కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన తదితర సంఘాలు సమావేశంలో పాల్గొనాలని వారు కోరారు.

మహిళల అభ్యున్నతికి 'నారీ శక్తి'



మహిళలకు కుట్టుమెషీన్లు పంపిణీ చేస్తున్న యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ మనోహర్

బోట్‌క్లబ్: మహిళలు అభ్యున్నతి కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నారీశక్తి పథకం ద్వారా రుణాలు అందిస్తోందని బ్యాంక్ రీజనల్ హెడ్ కాకి సాయి మనోహర్ అన్నారు. స్థానిక రవీంద్రనగర్‌లో బర్రి నాగేశ్వరావు, పాలెపు రాఘవేంద్రరావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్యాంక్ సౌజన్యంతో మహిళలకు బుధవారం కుట్టు మెషీన్లు పంపిణీ చేశారు. బ్యాంకు అందిస్తున్న రుణాలు సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహిస్తున్న పాలిసెట్ శిక్షణ తీసుకొంటున్న విద్యార్థులకు పతంజలి యోగా సమితి సభ్యులు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించారు. పతంజలి యోగా సమితి వ్యవస్థాపకులు రాఘవానంద మాట్లాడుతూ విద్యార్థులు పాలిటెక్నిక్‌లో సీటు సాధించాలన్న దృఢ సంకల్పంతో సాధన చేసి సీటు సాధించాలన్నారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు శాంతి, వినయ్, రామకృష్ణ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులను సత్కరించి జ్ఞాపికలు అందించారు.

'బార్' ఎన్నికలకు 9 నామినేషన్లు



అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేస్తున్న ఏలూరి సుబ్రహ్మణ్యం

కాకినాడ లీగల్: ఈ నెల 21వ తేదీన జరిగే కాకినాడ బార్ అసోసియేషన్ ఎన్నికలకు బుధవారం ఆఖరి రోజు తొమ్మిది నామినేషన్లు దాఖలయ్యాయి. ఆఖరి రోజు అధ్యక్ష పదవికి ఏలూరి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్ష పదవికి ముత్తా వెంకన్న, జనరల్ సెక్రటరీ పదవికి ఓబిలిశెట్టి సత్యనారాయణ, కోశాధికారి పదవికి కోకా వెంకట కృష్ణారావు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ పదవికి మంగ వెంకట శివ రామకృష్ణ, మహిళా ప్రతినిధి పదవికి ఎస్.స్వర్ణలత, సూపర్ సీనియర్ కమిటీ మెంబర్‌గా వేగుళ్ల వెంకటరమణమూర్తి, మహిళా కమిటీ మెంబర్‌గా కె.శ్రీవాణి, కమిటీ మెంబర్లుగా దుళ్ల నాగబాబు నామినేషన్ దాఖలు చేశారు. గురువారం పరిశీలన, 11వ తేదీన ఉపసంహరణకు గడువు ఉందని ఎన్నికల అధికారి ఎం.విశ్వేశ్వరరావు, అసిస్టెంట్ ఎన్నికల అధికారి చెక్కా శ్రీనివాస్ తెలిపారు.

క్రికెట్ స్టేడియం కోసం భూ పరిశీలన



సర్పవరంలో దేవస్థానం భూములను పరిశీలిస్తున్న కలెక్టరు షణ్మోహన్, ఎంపీ సతీష్

కాకినాడ రూరల్: మండలంలోని సర్పవరం గ్రామంలో రాజ్యలక్ష్మీ సమేత భావనారాయణ స్వామి ఆలయానికి చెందిన దేవస్థానం భూములను క్రికెట్ స్టేడియం నిర్మాణం నిమిత్తం కలెక్టరు షణ్మోహన్‌తో కలిసి ఎంపీ సానా సతీష్ బుధవారం పరిశీలించారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే పంతం నానాజీతో కలిసి కలెక్టరు భూములు పరిశీలించగా, మరో సారి ఎంపీ తదితరులతో పరిశీలించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఐపీఎల్ వంటి క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియం నిర్మాణానికి ప్రతిపాదనలు కోరడంతో స్థలం కోసం జిల్లాలో స్థలానికి అన్వేషణ చేపట్టారు. తూరంగిలో ఇప్పటికే స్థలాన్ని పరిశీలించారు. తాజాగా సర్పవరం దేవస్థానం భూమలను చూస్తున్నారు. కాకినాడకు ఆనుకుని అందుబాటులో ఉండే భూములు వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. ఎంపీ, కలెక్టర్‌తో పాటు సర్పవరం భూముల పరిశీలనలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, టీడీపీ నాయకులు జ్యోతుల నవీన్, వర్మ తదితరులు ఉన్నారు.

కరప మండల గ్రామ సర్పంచ్‌లు, గ్రామకార్యదర్శులు

ఎం.అనుపమ, ఎంపీడీఓ 9346790319,
పెంకే శ్రీలక్ష్మి, ఎంపీపీ 9908778808

గ్రామం	సర్పంచ్		కార్యదర్శి	
అరట్లకట్ట	గోపి సత్యవేణి	7993605566	వై.రామ్‌జీ	7416299365
జి.భావారం	రొక్కాల గనిరాజు	9502319888	కె.సంతోష్ మహదేవశర్మ	9666731272
గొడ్డటిపాలెం	గోన అనూష	8247395677	పి.త్రిమూర్తులు	9912985999
గొర్రిపూడి	కానూరి రమాదేవి	6301293869	కేఎస్ఎస్ సుధారాణి	9441031469
			ఎస్.వీరబాబు	9959327477
కరప	సాదే ఆశాజ్యోతి	9532066467	యు.నిర్మలాదేవి	9705687699
కొరిపల్లి	పలివెల నాగేశ్వరరావు	9666375249	ఆర్.సుబ్బలక్ష్మి	9640833799
కూరాడ	రావుల సూర్యచంద్రావతి	9014124070	ఎం.దుర్గాప్రసాద్	9494894376
నడకుదురు	దేగల లలితకుమారి	9666566235	వి.గోపాలకృష్ణ	9491369021
			కె.వరిజ	9676476445
పాతర్లగడ్డ	నాగిరెడ్డి ఏసుబాబు	9948445419	పి.సుధాకర్	8309460718
పెదకొత్తూరు	చింతా నాగలక్ష్మి	9848295290	పి.సునీల్	9705804540
పెద్దాపురప్పాడు	బిరుదా సరస్వతి	7993903954	ఎం.వీరభద్రరావు	9248356675
సిరిపురం	నున్న సుజాత	9989417657	డి.దుర్గాభవాని	9491729558
వాకాడ	అడబాల సత్య	9951975888	పి.సునీల్	9705804540
వలసపాకల	వాసంశెట్టి రామారావు	9553395145	ఎం.విజయలక్ష్మి	9912495319
వేళంగి	సవిలే నీలిమ	8790503563	పి.వీరభద్రరావు	7702400927
విజయరాయుడుపాలెం	వి.సీతారామరాఘవ	9182824192	ఎస్.వీరబాబు	9959327477
యండమూరు	మార్నెళ్ల శ్రీనివాసరావు	8688433626	పిఎస్‌వీఆర్ బహ్మానందం	9912697957
జెడ్.భావారం	కొత్త నాగలక్ష్మి	9014074678	వి.శ్రీదేవి	9490710952
పెనుగుదురు	రెడ్డిపల్లి వెంకటమాధవి	8498033555	బి.చంద్రకళ	7036554234

పాస్టర్స్ ఫెలోషిప్ కార్యవర్గం



ఇంద్రపాలెం పాస్టర్స్ ఫెలోషిప్ కార్యవర్గ సభ్యులు

కాకినాడ రూరల్: మండలంలోని ఇంద్రపాలెం పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొవ్వాడ డివిల్సన్ హోలీ గాడ్స్ చర్చిలో బిషప్ జ్యోతికుమార్ అధ్యక్షతన జరిగిన ఎన్నికలో ప్రెసిడెంట్‌గా రెవరెండ్ టి.సాల్మాన్, వైస్ ప్రెసిడెంట్‌గా పి.స్టీఫెన్‌రాజ్, కార్యదర్శిగా రెవరెండ్ పి.విల్సన్ బాబు ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శిగా పి.చంద్రమౌళి, కోశాధికారిగా బి.దివాకర్, సంయుక్త కోశాధికారిగా ఎ.సురేష్‌బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జోయెల్ ప్రసాద్, రవి జోసెఫ్, జెక్కర్యా, ఫిబే కుమారి, విజయ, ఇమ్మానుయేల్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బిషప్ జోసఫ్ బిన్నీ, రెవరెండ్ విజయకుమార్, రెవరెండ్ జాషువా గిరి, రెవరెండ్ దేవిశెట్టి చార్లెస్ తదితరులు పాల్గొన్నారు.

దాడి కేసులో ముగ్గురి అరెస్ట్

కాకినాడ రూరల్: రమణయ్యపేట గ్రామంలోని పాత గైగోలుపాడు పెంకే వారి కాలనీలో మద్యం దుకాణం వద్ద వ్యక్తిపై బీరు బాటిల్స్‌తో దాడికి పాల్పడిన ముగ్గురిని సర్పవరం పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. పోలీసులు వివరాలు ప్రకారం ఈనెల ఒకటిన మధ్యాహ్నం మద్యం దుకాణం వద్ద చిన్న పాటి వివాదం పెద్దదిగా మారడంతో ఒక వ్యక్తిపై బీరు బాటిల్స్‌తో తీవ్ర రక్తస్రావం అయ్యేలా గాయపరిచారు. బాధితుడి ఫిర్యాదు మేరకు నిందితులు పాలిక రమేష్, దాసరి రాజు, గంజా దుర్గా ప్రసాదరావుపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్టు ఎస్సై పి.శ్రీనివాస్ కుమార్ కేసు నమోదు చేశారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించిందని, మరో నిందితుడు పరారీలో ఉన్నట్టు ఎస్సై తెలియజేశారు.

విద్యుత్ సరఫరాకు రేపు అంతరాయం

బోట్‌క్లబ్: జగన్నాథపురం సబ్‌స్టేషన్ పరిధిలో వార్షిక మరమ్మతుల కోసం శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈఎన్ ఉదయభాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జగన్నాథపురం ఫీడర్ పరిధిలోని జె.రామారావుపేట, కోమలివారివీధి, చిన్ని మెస్ ఏరియా, జమ్మిచెట్టు సెంటర్, చిన్న మార్కెట్, యేసువారివీధి, పాత జగన్నాథపురం బ్రిడ్జి, మున్సిబ్ జంక్షన్, ఎంఎస్ఎన్ చార్టీస్, కడారివారి వీధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటలు వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పాడుతుందన్నారు. వినియోగదారులకు సహకరించాలని కోరారు.

రైతు కావ్యానికి ఉత్తమ పురస్కారం

బోట్‌క్లబ్: విజయవాడలోని మక్కెన రామసుబ్బయ్య ఫౌండేషన్ 11వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో కాకినాడకు చెందిన ర్యాలీ ప్రసాద్ రచించిన రైతు దీర్ఘ కావ్యానికి పురస్కారం లభించింది. దేశంలో రైతుల దుర్భర జీవితాన్ని, రైతుల ఆవశ్యకతను తెలుపుతూ రచించిన ఈ కావ్యం ఆద్యంతం స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ప్రతి ఒక్క రైతు విలువను తెలిపేలా ఈ కావ్యాన్ని రచించారని ఫౌండేషన్ అధ్యక్షుడు ఆచార్య మక్కెన శ్రీను అన్నారు. ఈ నెల చివరి వారంలో పురస్కారం ప్రదానం చేస్తారని ఆయన తెలిపారు. ర్యాలీ ప్రసాద్‌ను ఆదిత్య యూనివర్సిటీ చాన్సెలర్ నల్లమిల్లి శేషారెడ్డి, కాకినాడ రచయితల సంఘం ఉపాధ్యక్షులు గొడవర్తి సత్యమూర్తి, కార్యదర్శి టీవీవీ సత్యనారాయణ, కోశాధికారి వడిశెట్టి భాస్కరరెడ్డి అభినందించారు.

వివిధ శాఖల ప్రగతిపై ఎమ్మెల్యే సమీక్ష



ఉపకరణాలు పొందిన చిన్నారులతో భవిత సిబ్బంది, తల్లులు

కరప: స్థానిక మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో బుధవారం మండల స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు, గ్రామ కార్యదర్శులు, వీఆర్వోలతో వివిధ శాఖల పనితీరుపై ఎమ్మెల్యే నానాజీ సమీక్షించారు. ముందుగా జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేకావసరాలు గల విద్యార్థులకు అలెన్కో సంస్థ సమకూర్చిన ఉపకరణాలను ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మితో కలసి పంపిణీ చేశారు. తర్వాత మండల ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓలు కె.బుల్లికృష్ణవేణి, పి.సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల ఉపాధ్యాయులతో ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థుల చేరికలపై సమీక్షించి పలు సూచనలిచ్చారు. అనంతరం ఉపాధ్యాయులు, నాయకులతో కలసి ఆయన ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహాత్మ జ్యోతి బాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయంలో షెడ్‌ను ప్రారంభించారు. ఎంపీడీఓ ఎం.అనుపమ, తహసీల్దార్ ఎస్.సత్యనారాయణ, ఈఓపీఆర్డీ ఎస్వీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చెట్టును తొలగించండి



సిరిపురం-వేళంగి గ్రామాల మధ్య రోడ్డుకు అడ్డంగా పడి ఉన్న మామిడిచెట్టు

కరప: రోడ్డుకు అడ్డంగా మామిడిచెట్టు విరిగి పడటంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. చెట్టు విరిగిపడి నాలురోజులైనా ఎవరూ పట్టించుకోవడం లేదని సిరిపురం గ్రామస్తులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలో సిరిపురం నుంచి వేళంగి వెళ్లే రహదారిలో నాలుగు రోజుల క్రితం మబ్బులతో వీచిన ఈదురుగాలులకు రోడ్డు పక్కన ఉండే మామిడి చెట్టు విరిగి రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. దీంతో రాకపోకలు స్తంభించిపోయాయి. సిరిపురం గ్రామస్తులు వేళంగి, మండలకేంద్రం కరప, ఇతర గ్రామాలకు వెళ్లాలన్నా ఈ రహదారి మీదుగానే ప్రయాణిస్తుంటారు. చెట్టు రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో ద్విచక్ర వాహన చోదకులు, కార్లపై వెళ్లేవారు సిరిపురం నుంచి కాలువగట్టురోడ్డు మీదుగా జి.భావారం నుంచి చుట్టు తిరిగి వెళుతున్నారు. పాదచారులైతే చెట్టును తప్పించుకుని నానా అవస్థలు పడుతూ రాకపోకలు సాగిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై పడిన మామిడిచెట్టును తొలగించి, రాకపోకలను పునరుద్ధరించాలని సిరిపురం గ్రామస్తులు కోరుతున్నారు.

ఎద్దులు, గుర్రాలు సై అంటే సై

- చేబ్రోలులో పరుగు పందేలకు ఏర్పాట్లు
- 12, 13 తేదీల్లో నిర్వహణకు సమాయత్తం



పందేల కోసం చేబ్రోలు చేరుకున్న గుర్రాలు

పిఠాపురం: గొల్లప్రోలు మండలం చేబ్రోలులో రంకెలేసేందుకు ఎద్దులు సిద్ధమవుతుండగా, దౌడు తీసేందుకు గుర్రాలు సమాయత్తమవుతున్నాయి. చేబ్రోలు శ్రీసీతారామస్వామి వారి శ్రీరామ నవమి ఉత్సవాల సందర్భంగా స్థానిక జనసేన నేతల ఆధ్వర్యంలో 12వ తేదీన ఎడ్ల బళ్ల పోటీలు, 13న గుర్రాల పందేలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. చేబ్రోలులో ఏటా నవమి ఉత్సవాల్లో ఎడ్ల బళ్ల పోటీలు నిర్వహిస్తుంటారు. ఈ ఏడాది జనసేన నేతలు రెండు వర్గాలుగా ఎద్దులు, గుర్రాల పరుగుపందేలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఎద్దులు, గుర్రాలు చేబ్రోలు చేరుకుంటున్నాయి. మూడు రోజుల పాటు పందేలు జరిగే ప్రాంతాలను ఎడ్లకు గుర్రాలకు అలవాటు చేసేందుకే వాటిని ఇక్కడకు తీసుకువస్తున్నట్టు నిర్వాహకులు చెబుతున్నారు.

వివాదాల నేపథ్యంలో

జనసేన రెండు వర్గాల మధ్య అంతర్గత విభేదాలు నెలకొన్న నేపథ్యంలో ఎడ్లు, గుర్రాల పందేలపై సందిగ్ధత నెలకొందంటున్నారు. ఇరు వర్గాలు వివాదాలకు దిగే అవకాశం ఉండడంతో అనుమతులు నిరాకరించే అవకాశం ఉన్నట్లు పోలీసు వర్గాలు చెబుతున్నారు. ప్రశాంత వాతావరణంలో పందేలు జరిగే అవకాశం లేక పోతే అనుమతి నిరాకరించనున్నట్లు పోలీసులు తెలిపారు.

బాధ్యత లేని భద్రత!



పిఠాపురంలో ప్రమాదకర స్థితిలో విద్యార్థులను తరలిస్తున్న ఆటో

పిఠాపురం: పిఠాపురంలో ప్రైయివేటు పాఠశాలల విద్యార్థులను పరిమితికి మించి ప్రమాదకర పరిస్థితుల్లో తరలిస్తున్నారు. ఒక ఆటోలో ఏకంగా 20 మంది పిల్లలను ఎక్కించడమే కాకుండా వారిని ప్రమాదకర స్థితిలో డోర్లపై కూర్చోబెట్టి తరలిస్తున్నారు. ఇటీవలే గొల్లప్రోలు మండలం చెందుర్తిలో స్కూలు వ్యాన్ కాలువలో పడి విద్యార్థులకు గాయాలైన నేపథ్యంలో ఇలాంటి తరలింపులపై పోలీసులు దృష్టి సారించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.